

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శనివారం, మార్చి 7, 2026 పేజీలు: 7


## జటప్రోలు గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్

# పాఠశాల భవనాలు

- -20 ఎకరలా భూమి ఇంటిగ్రేటెడ్ స్కూలుకు
- -విశాలమైన క్రికెట్ మైదానం సోలార్ విండో ఎనర్జీ సౌకర్యాలు
- -900 మంది విద్యార్థులు భవనంలో కూర్చొని భోజన వసతులు
- -5 వేల పుస్తకాలతో లైబ్రరీ ఏర్పాట్లు
- -120 మంది టీచర్లు పనిచేస్తారు
- -18 నెలలలో పూర్తి కాబోతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్
- -20 27 విద్య సంవత్సరంలో ప్రారంభం
- -తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యట శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్ మార్చి 6 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న జటప్రోలు గ్రామంలో 200 కోట్ల నిధుల పెట్టుబడులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటన శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినది . రాష్ట్ర ప్రభుత్వము 18 నెలల లోపలనే పూర్తి చేసి 20 27 సంవత్సరములో ప్రారంభిస్తామని ప్రభుత్వం సమాచారం. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం లో ఉన్న మండల గ్రామాల బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మొదటిదిశ పిల్లర్లు వేశారు జిల్లాలలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు పేద విద్యార్థులకు విద్యను అందించాలని భావనతో మొట్టమొదటిసారిగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకొని అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న జటప్రోలు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి భూమి కావాలి అంటే గ్రామ ప్రజలు 20 ఎకరాలు భూమిని ప్రభుత్వానికి అందించగా



## విద్యార్థులకు మెనూ ప్రకారమే

# భోజనం అందించాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి
వెల్దండ కల్వకుర్తి మండలాలలో ఫుడ్ కమిషన్ ఆకస్మిక తనిఖీలు



**కల్వకుర్తి, మార్చ్ 6 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ, కల్వకుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయం, కేజీబీవీ, గుండాల ఏకలవ్య విద్యాలయం, అంగన్వాడీ కేంద్రం, రేషన్ దుకాణాన్ని కల్వకుర్తిలో పాఠశాలలు ఆసుపత్రి రేషన్ బియ్యం గోదాములను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు గోవర్ధన్ రెడ్డి, ఆర్డీవో జనార్దన్ రెడ్డితో కలిసి ఆయన ఆకస్మికంగా

## పారిశుధ్య కార్మికులతో కలిసి పాల్గొన్న కలెక్టర్

నాగర్ కర్నూల్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్మికులతో కలిసి, చీపిరీ పట్టి పాల్గొని శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన మొదటి థీమ్ “పరిశుభ్రత” కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో కలెక్టర్ చీపిరి పట్టి ప్రారంభించారు. శుక్రవారం ఐడీఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా చీపిరి పట్టి అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



# జటప్రోలు గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనాలు

200 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవనాలు అందులోనే హాస్టల్స్ వసతులు విద్యార్థులు ఆడుకునే మైదానాలు తదితర వసతులు ఏర్పాటు చేస్తున్నారు, ఇక్కడ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలలో ఇంగ్లీష్ మీడియం ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య బోధన ఇక్కడ ఉంటుంది పాఠశాలలో స్టెంత్ సుమారు2.500 మంది పేద విద్యార్థులు చదువుకునేందుకు అవకాశం ఈ స్కూల్లో ఉంటుంది పాఠశాలలో కనీసం 120 మంది టీచర్లు పనిచేస్తారు డిజిటల్ క్లాసులతో పాటు స్మార్ట్ బోర్డుల ద్వారా విద్యా బోధన ఉపాధ్యాయులు అందిస్తారు ఇక్కడ పాఠశాల భవనాలు హాస్టల్లో వసతులు వాటర్స్ సౌకర్యాలను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు ప్రభుత్వం చేస్తున్నది. స్థానిక పరిస్థితులు వాతావరణ స్థితిగతులకు అనుకూలంగా కలరింగ్ భవనాల డిజైనింగ్ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్యాంపులో కలర్ఫుల్ తరగతి గదులు డాక్యుమెంటరీలు, లాబొరేటర్లు, కంప్యూటర్, ల్యాబ్, సుమారు 5 వేల పుస్తకాలతో లైబ్రరీ ఏర్పాట్లు ఇక్కడ చేయబోతున్నారు ఒకేసారి 900 మంది భవనములో కూర్చుని భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ నిర్మాణం ఉంటుంది ప్రతి డార్మెంటులో పది బెడ్లు రెండు బాత్రూములు ఉంటాయి హాస్టల్లో ఆడిటోరియం గ్రీన్ క్యాంపస్ సోలార్ విండ్ ఎనర్జీ సౌకర్యాలు కల్పిస్తారు కేవలం విద్యా బోధన కే కాకుండా స్పోర్ట్స్ కల్చర్ కార్యక్రమాలు కూడా ఇందులో నిర్వహిస్తారు విశాలమైన క్రికెట్ మైదానం ఫుట్బాల్ బాస్కెట్బాల్ ఇండోర్ ఔట్డోర్ గ్రౌండ్ స్విమ్మింగ్ పూల్ ఇతర సౌకర్యాలు కూడా ఇందులో ఉంటాయని ప్రభుత్వ సమాచారం. ఒకప్పుడు జటప్రోల్ను సంస్థానం పిలిచేవారు ఇప్పుడు సకల సౌకర్యాలతో అంగరంగ వైభవంగా వెలగబోతున్న ఇంటి గ్రేటెడ్ స్కూల్ , జటప్రోలు రూపురేఖలను మారుస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు ఇలాంటి స్కూల్ భవనాలు నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నారు త్వరలోనే మిగిలి ఉన్న నియోజకవర్గాలలో ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రభుత్వ సమాచారం. జటప్రోలు గ్రామంలో మొదలుపెట్టిన ఈ స్కూలు 18 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇక్కడ కాంట్రాక్టర్లు వివరిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వ మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను 18 నెలల్లో పూర్తి చేసి 20 27 విద్యా సంవత్సరంలో ప్రారంభించడానికి ప్రభుత్వ ము వేగవంతంగా పనులు కొనసాగించాయి.

## పారిశుధ్య కార్మికులతో కలిసి పాల్గొన్న కలెక్టర్

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా నేటి నుండి మార్చి 15వ తేదీ వరకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయ పరిసరాలు, గదులు, రికార్డు గదులు పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన ఫైళ్లు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మురికి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ముందుగానే గుర్తించి వాటిని శుభ్రం చేయాలని తెలిపారు. ఈ పది రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మురుగు కాలువలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిశుభ్రత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

పరిశుభ్రతతో పాటు పరిపాలనలో వేగం పెంచేందుకు ఫైల్స్ క్లియరెన్స్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని శాఖలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు ప్రజలు కలిసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరిశుద్ధ కార్మికుల సేవలను అభినందిస్తూ, సమాజ ఆరోగ్య రక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతపై సామూహిక బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు రమేష్ కుమార్, శ్రీరాములు, అధికారులు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు సమాన హక్కులు కల్పించాలి

**-విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి**
**-లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీ ఏ.శ్రీదేవి**

నాగర్ కర్నూల్ : మార్చ్ 06ప్రజా జ్యోతి

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలోశుక్రవారం పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ.శ్రీదేవి సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8 వ, తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామని,1975 లో ఐక్యరాజ్యసమితి మార్చి 8న,అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తించిందని మహిళల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు మహిళ దినోత్సవం ఒక గొప్ప వేదిక అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా మహిళల సాధికారత,హక్కుల పెంపుకు ఈ దినోత్సవం తోడ్పడుతుందన్నారు.మహిళ దినోత్సవం రోజు పురుషులు,మహిళలు కలిసి లింగ సమానత్వం కోసం పని చేయాలని మహిళలకు సమాన అవకాశాలు,హక్కులు కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు.విద్యార్థి దశ అనేది కీలక దశ కాబట్టి కష్ట పడి చదివి జీవితం లో ఉన్నతంగా స్థిరపడాలని ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని దానికి అనుగుణంగా చదవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,శ్రీ రాములు ప్రిన్సిపల్ డిగ్రీ కళాశాల, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందించాలి

తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో వేర్వేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించొద్దని సిబ్బందికి సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏకలవ్య విద్యాలయంలో మధ్యాహ్నం భోజనం తగినంత లేకపోవడంపై ఆయన సిబ్బందిపై మండిపడ్డారు అనంతరం రేషన్ షాపుల్లో నిలువ పట్టిక ఫిర్యాదు బాక్సును ఏర్పాటు చేయాలని అధికారులకు నర్సింగ్ రావు, రాజేందర్ లను ఆయన ఆదేశించారు. ఎమ్మార్వో ఇబ్రహీం, ఆయన వెంట జిల్లా మండల అధికారులు ఉన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులపై పన్ను భారం ఎందుకు..?

**- ప్రభుత్వ నిర్ణయంపై ఏ ఐ ఎం ఎస్ సి మండిపాటు**

**- తక్కువ వేతనాలతో జీవిస్తున్న ఉపాధ్యాయులపై అదనపు భారం అన్యాయం**

మహబూబ్‌నగర్, మార్చి 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులపై ప్రొఫెషనల్ ట్యాక్స్ విధించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఆల్ ఇండియా మైనారిటీ స్టూడెంట్స్ కౌన్సిల్ (ఏ ఐ ఎం ఎస్ సి) తీవ్రంగా ఖండించింది. ఇప్పటికే తక్కువ వేతనాలతో జీవనం సాగిస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులపై అదనపు పన్ను విధించడం వారి జీవనోపాధిని మరింత సంక్షోభంలోకి నెట్టే చర్యగా పేర్కొంది. ఈ మేరకు ఏ ఐ ఎం ఎస్ సి వ్యవస్థాపకుడు ఎం.డి. ఖాజా హుస్సేన్ శుక్ర వారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉపాధ్యాయులపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యా రంగంలో ఉపాధ్యాయులు ఇప్పటికే తక్కువ జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో ప్రభుత్వం మరింత పన్ను భారం మోపడం అన్యాయమని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితులను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే వేలాది మంది ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి తలెత్తుతుందని ఏ ఐ ఎం ఎస్ సి ఆందోళన వ్యక్తం చేసింది. అందువల్ల ప్రైవేట్ ఉపాధ్యాయులపై ప్రొఫెషనల్ ట్యాక్స్ విధించే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఏ ఐ ఎం ఎస్ సి డిమాండ్ చేసింది. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెన్‌డౌన్ ఉద్యమాలు, నిరసనలు చేపట్టి ఈ నిర్ణయాన్ని పూర్తిగా ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించింది



# రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు కొండాపూర్ గిరిజన విద్యార్థుల ఎంపిక

**ధన్వాడ మార్చి 6 (ప్రజా జ్యోతి)**

ధన్వాడ మండలంలోని కొండాపూర్ పీఎం శ్రీ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా మారింది

ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జీఎఫ్ (రాఎష్ట్రశీశీశ్రీ +ఖఎవం ఖీవసవతీఫ్ఱశీఅ) 14 సంవత్సరాల లోపు బాలుర సాఫ్ట్బాల్ పోటీలకు పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల నుండి ఏడవ తరగతి చదువుతున్న వికేష్ విఘ్నేష్ మరియు అభిరామ్ ఎంపికయ్యారు

జిల్లా స్థాయి పోటీలలో తమ ప్రతిభను కనబరిచి ఈ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు చిన్న వయస్సులోనే క్రీడలపై ఆసక్తి చూపుతూ క్రమశిక్షణతో సాధన చేస్తూ రాష్ట్రస్థాయి వరకు చేరుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు తెలిపారు

విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపల్ రాజారాం హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలతో పాటు చదువులో కూడా రాణించేలా పాఠశాలలో ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు అలాగే రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి పాఠశాలకు మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు



ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సాంబియా నాయక్ పీడీ డాక్టర్ ఎం రామ్మోహన్ గౌడ్ పీఈటీ ఆంజనేయులు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు

పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని వారు పేర్కొన్నారు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఈ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు

# ఉద్యోగ వ్యాపారాలలో మీరు ఏ స్థాయిలో ఉంటారు

**కొల్లాపూర్ మార్చి 6 ప్రజా జ్యోతి**

జీవన విధానంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక వృత్తిని నిర్ణయించుకుని దానిని కొనసాగిస్తూ ఉంటారు అది ప్రభుత్వ రంగం కావచ్చు లేదా ప్రైవేటు రంగం కావచ్చు. చేసే వృత్తిలో కొందరికి ఆదాయం ఎక్కువగా ఉంటుంది మరికొందరికి పేరు ప్రఖ్యాతులు ఎక్కువగా ఉంటాయి మరికొందరికి పెద్ద స్థాయిలో వ్యాపారం లేదా ఉద్యోగాలు చేస్తూ ఉంటారు కానీ పేరు ప్రఖ్యాతులు ఉండవు. కొందరు చిన్న వృత్తులు చేస్తారు అత్యధిక ఆదాయాన్ని కలిగి ఉంటారు వృత్తిలో స్థాయి నిర్ణయాన్ని జ్యోతిష్య శాస్త్రంలో చాలా వివరంగా తెలియజేయబడింది దీన్ని మూడు రకాలుగా పరిశీలన చేయవచ్చు. ఏ లగ్నమైనప్పటికీ జాతకంలోని రెండవ స్థానాన్ని లేదా ఆరవ స్థానాన్ని లేదా పదవ స్థానాన్ని బుధుడు లేదా శని భగవానుడు చూస్తూ ఉండాలి ఇటువంటి జాతకులు జీవితంలో మంచి ఉద్యోగం కానీ వ్యాపారం లో గాని స్థిరపడతారు వీరికి వ్యాపారం కానీ ఉద్యోగం కానీ బ్రేక్ అనగా విరామం ఉండదు. రెండవ విధానం ప్రకారం జాతక చక్రం నందలి రెండవ స్థానాధిపతిని లేదా ఆరవ స్థానాధిపతిని లేదా పదవ స్థానాధిపతిని బుధుడు లేదా శని భగవానుల దృష్టిఉండాలి వీరు కూడా ఉద్యోగ వ్యాపార విషయాలలో మంచి స్థాయిని పొందగలుగుతారు. మూడవ విధానం ప్రకారం రెండు లేదా ఆరు లేదా పదవ స్థానాధిపతులతో బుధుడు లేదా శని భగవానుడు కలిసి ఉండాలి ఈ మూడవ స్థితి అయితే జాతకులు ఉన్నత స్థాయిలో ఉద్యోగం లేదా వ్యాపారాలు చేస్తుంటారు రెండవ స్థానాధిపతితో బుధుడు లేదా శని భగవానుడు కలిసి ఉన్నప్పుడు వీళ్ళ ఆదాయం వారు కూడా ఊహించని స్థాయిలో ఎక్కువగా ఉంటుంది ఈ బుధుడు శని భగవానుడు ఎవరైనా సరే ఆరవధిపతితో కలిసి ఉన్నప్పుడు వృత్తిలో మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయి పదవ అధిపతితో బుధుడు లేదా శని భగవానుడు కలిసి ఉన్నప్పుడు ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తూ ఉంటారు. పై విధానాలలో ఏ రకమైన కాంబినేషన్స్ ఉంటే వృత్తి ఉద్యోగాలలో ఆ స్థాయిలో ఉంటారు ఇప్పటివరకు బుధుడు లేదా శని భగవానుడు అని చెప్పడం జరిగింది రెండు గ్రహాలు కలిస్తే మరింత ఎక్కువ ఫలితాలు ఇస్తాయి పై మూడు విధానాల లో ఏ ఒక్కటైనా కలవకపోతే



ఉద్యోగం లేదా వృత్తి చాలా చిన్న స్థాయిలో ఉంటుంది కొంతకాలం వ్యాపారం కొంతకాలం విరామం తీసుకుంటారు చిన్న చిన్న పనులు లేదా ఉద్యోగాలు చేస్తూ ఉంటారు. మరల ఉద్యోగం తర్వాత విరామం వస్తుంది కొంతకాలం తర్వాత మరల ఉద్యోగం చేస్తుంటారు ఎప్పటికప్పుడు ఉద్యోగాలు లేదా పని కోసం వెతుక్కుంటూ ఉండాలిమీ జాతక చక్రాలు పరిశీలించుకుని మీ వృత్తి లేదా ఉద్యోగం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు ఉద్యోగ వ్యాపార స్థాయి బలహీనంగా ఉంటే దానికి చిన్న చిన్న పరిహారాలు ద్వారా సమస్యల నుండి బయటపడి మంచి వ్యాపార ఉద్యోగాలలో స్థిర పడవచ్చు అని ఆలోచనలో ఉన్న సమాజం సొసైటీలో జాతకాలను నమ్మే ప్రతి ఒక్కరి ఆలోచనలు ఉంటాయి.

## చిన్నంబావిలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ప్రారంభం

చిన్నంబావి, మార్చి 6 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం చిన్నంబావి మండల కేంద్రంలో ప్రారంభమైంది. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మండల అధికారులు ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులతో కలిసి చిన్నంబావి చౌరస్తా వద్ద అవగాహన ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు గ్రామాల్లో పారిశుధ్యం, రోడ్ల పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా చూడడం, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడమే లక్ష్యంగా 99 రోజుల కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని, గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడాలని సూచించారు.ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో 99 రోజుల పాటు ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా పారిశుధ్యం, మంచినీటి వసతి, డ్రైనేజీలు, రోడ్ల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణ ఆదర్శ్ గౌడు, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీఓ రామస్వామి, ఏపీవో ధనుంజయ్ రాజ్, ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, భీమయ్య, పంచాయతీ ఆపరేటర్ సంపంగి ఈశ్వర్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## టీబీ ఎక్స్-రే శిబిరం ప్రారంభించిన సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్



**కొల్లాపూర్ మార్చి 6 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు పాత ఉర్దూ మీడియం స్కూల్ భవనంలో ఉచిత టీబీ ఎక్స్-రే శిబిరంను పెట్లవెల్లి సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామస్తులు ఆరోగ్యం కోసమే ఈ టీబీ శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలో ఎవరైనా ప్రజలు దగ్గు,జ్వరం,ఆయాసం వంటి లక్షణాలతో బాధపడుతూ ఉంటే ఉచిత శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. వైద్యం చూయించుకున్న ప్రజలకు ఉచిత మందులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు గోవు రాజు,ఖలీల్,శేషు నాయుడు, బిజెపి నాయకులు భరత్ చంద్ర,మరియు డాక్టర్ దీప్తి, డాక్టర్ శ్రీశైలం సూపర్వైజర్స్ వెంకటమ్మ,నర్సమ్మ, ఏఎన్ఎం మంజుల వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి

- బాల్య వివాహాలపై కఠిన చర్యలు తప్పవు
- "బాల్ వివాహ్ ముక్త్ భారత్"పై అవగాహన కార్యక్రమం



వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (ప్రజాజ్యోతి):

18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని సీడబ్ల్యూసీ సభ్యుడు విజయకుమార్ తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా శుక్రవారం మండల మహిళా సమైక్య భవనంలో వనపర్తి మండల మహిళా సమైక్య పరిధిలోని గ్రామ సంఘాల అధ్యక్షులు, సీఆర్పీలకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో "బాల్ వివాహ్ ముక్త్ భారత్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు విజయకుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్య వివాహాల వల్ల పిల్లలు చదువును కోల్పోవడం, శారీరక ఎదుగుదల దెబ్బతినడం, రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని చెప్పారు. చిన్న వయస్సులో గర్భం దాల్చడం వల్ల తల్లి, శిశువుల ప్రాణాలకు ప్రమాదం ఉంటుందని, పుట్టే శిశువులు తక్కువ బరువుతో పుట్టే అవకాశముందని వివరించారు. గ్రామ స్థాయిలో మహిళా సంఘాల సమావేశాల్లో బాల్య వివాహాల నివారణ అంశాన్ని ఎజెండాలో చేర్చి చర్చించాలని సూచించారు. ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహించినా, చేయడానికి ప్రయత్నించినా లేదా సహకరించినా బాల్య వివాహ నిషేధ చట్టం--2006 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం. రాంబాబు, వనపర్తి మండల సమైక్య ఏపీఎం బుచ్చన్న, సీసీలు, డీసీపీయం సోషల్ వర్కర్ ఎం. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్, మార్చి 6 ( ప్రజా జ్యోతి బ్యూరో )ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలే ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రధాన లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. 99 రోజుల కార్యాచరణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఐదు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, రోడ్డు భద్రత, సంక్షేమం, పిల్లల రక్షణ, డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పట్టణాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రజలు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం దేవరకద్రలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆస్పత్రి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అధికారులు పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

# అందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి

మహబూబ్‌నగర్, మార్చి 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టులు, ఉర్దూ మీడియా విభాగాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో 252లో ఉన్న లోపాలను యూనియన్ తరపున ముందుగానే ప్రభుత్వం, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆ సూచనల మేరకు ఇప్పటికే కొన్ని సవరణలు చేసినట్లు చెప్పారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ల కేటాయింపులో కోత పెడుతున్నారనే అపోహలు అవసరం లేదన్నారు. ఈ విషయాన్ని ఐఅండ్‌పీఆర్ కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇటీవల డెస్క్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు టీయూడబ్ల్యూజే తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు పేర్కొన్నారు.టీయూడబ్ల్యూజే గత ఆరున్నర దశాబ్దాలుగా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతోందని, ఏ ప్రభుత్వం లేదా రాజకీయ పార్టీకి కొమ్ముకాయదని విరాహత్ అలీ స్పష్టం చేశారు. మండల స్థాయి విలేకరులకు అక్రెడిటేషన్ కార్డులు అందేలా కృషి చేసిన సంఘం టీయూడబ్ల్యూజేనని గుర్తు చేశారు.రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో యూనియన్ బలోపేతానికి కృషి చేసిన ప్రతి సభ్యుడికి ధన్యవాదాలు





తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టుల అక్రెడిటేషన్ మాత్రమే కాకుండా వారి ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కూడా యూనియన్ తరపున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ తరపున డెస్క్ జర్నలిస్టులు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీకి వినతి పత్రం అందజేశారు. జీవోలో మరిన్ని సవరణలు చేసి వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, మహబూబ్‌నగర్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు కాటం నాగరాజుగౌడ్, జిల్లా కార్యదర్శి ఎన్ సతీష్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా, జిల్లా కోశాధికారి జిల్లెల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో మహబూబ్‌నగర్ నగరానికి నూతన రూపం

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్‌నగర్, మార్చి 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగరాన్ని వచ్చే ఐదేళ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నగరంలోని 31వ డివిజన్ గణేష్‌నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన అధికారులకు, ప్రజలకు కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో నగర అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూ.220 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.603 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రతి డివిజన్ అభివృద్ధి పనుల కోసం త్వరలో రూ.50 లక్షలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. గణేష్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు, కార్పొరేటర్లు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సైకిల్ రైడర్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఘన సన్మానం





**నర్వ మార్చ్ 6 ప్రజా జ్యోతి**

ఈనెల 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన , అస్మిత ఖే లో ఇండియా రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో నర్వ నుండి వెళ్లి పోటీలో తలపడిన నా రోల్ మండల వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, శుక్రవారం నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిటైర్డ్ పిఈటి గోపాల్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొనగా,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి 60 మంది బాలికలు పాల్గొనగా, అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్వ సైకిలింగ్ రైడర్స్ 15 మంది పాల్గొని, మంచి ప్రతిభ చాటి 16 సంవత్సరాల లోపు 10 కిలోమీటర్ల సైకిల్ పోటీలలో కే. మహేశ్వరి, 4 వ స్థానం, జి మౌనిక, ఐదవ స్థానం, ఖ. అర్చన 6వ స్థానం, డి. భవాని ఏడవ వస్తానం, టీ. సౌజన్య 9వ స్థానం, సి దుర్గా 10వ స్థానం, ఆర్. అశ్విని 11వ స్థానం, ఐదు కిలోమీటర్ల సైకిల్ పోటీలలో అఖిల ,లావణ్య ,పి. మీనాక్షి, సి. చందు, సి. సౌమ్య, ఎం. అవంతి. కె. వెన్నెల ,ఎం. అక్షయ , ప్రతిభ కనబరిచి మెడల్స్, ప్రశంసా పత్రాలు పొందినట్లు పాఠశాలహెచ్ఎం సునీత, ఫిజికల్ డైరెక్టర్ స్వరూప ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో నైపుణ్యతను ప్రదర్శించిన సైకిల్ రైడర్స్ ను అందుకు కృషి చేసిన పిడి స్వరూపను ఈ నెల 6న పాఠశాలలో గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి ఉప సర్పంచ్ దండు అజయ్ వార్డు సభ్యుడు నర్సింలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, బి.గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, సమాజంలో గౌరవం సంపూర్ణ ఆరోగ్యం స్పోర్ట్స్ కోటాలో సర్టిఫికెట్స్ వలన ఉద్యోగాలు లభిస్తాయని, సర్పంచ్ హనుమంత్ రెడ్డి క్రీడాకారులకు క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో అయ్యన్న, ఉపాధ్యాయ బృందం, మధుసూదన్, మల్లేష్ ,మన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన నాయకులు

**మల్దకల్ మార్చి 06(ప్రజా జ్యోతి):**

మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచ్ సరోజమ్మ నరసింహులు,భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. తాటికుంట గ్రామానికి చెందిన ఆరవ వార్డు సభ్యులు నరసింహులు కూతురు వివాహం తాటికుంట లో జరగగా వారు పాల్గొని ఆశీస్సులు అందజేశారు.



# మందులపై జీఎస్టీ ఎత్తివేయాలి

## – మెడికల్ అండ్ సేల్స్ ప్రతినిధుల సమస్యలు పరిష్కరించాలి : టీఎంఎస్ఆర్‌యూ




మహబూబ్‌నగర్, మార్చి 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మందులపై విధించిన జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎంఎస్ఆర్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని సింధు హోటల్‌లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా టీఎంఎస్ఆర్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ భాను కిరణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ల వల్ల ఉద్యోగ భద్రతకు తీవ్ర విఘాతం కలుగుతోందని విమర్శించారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కులను ఈ చట్టాలు పరిమితం చేస్తున్నాయని అన్నారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్ -- 1976ను నిర్వీర్యం చేయడం వల్ల మెడికల్ రిప్రజెంటేటివ్స్ అనేక హక్కులు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మందులపై జీఎస్టీని పూర్తిగా ఎత్తివేసి వాటి ధరలను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు కోరారు. నకిలీ, నాసిరకమైన మందుల తయారీని అరికట్టాలని, ఆన్‌లైన్ ద్వారా మందుల అమ్మకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ రంగంలోని ఔషధ కంపెనీలను పునరుద్ధరించి మందుల ఉత్పత్తిని ప్రారంభించాలని పేర్కొన్నారు. సేల్స్ లక్ష్యాల పేరుతో ఉద్యోగులపై యాజమాన్యాలు వేధింపులు, బెదిరింపులు చేయడం ఆపాలని, గాడ్జెట్లు, యాప్స్ ద్వారా ఉద్యోగులపై నిఘా పెట్టడం వారి గోప్యతకు భంగం కలిగిస్తోందని విమర్శించారు. సమాజ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మెడికల్ అండ్ సేల్స్ ప్రతినిధుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం మరియు యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని కోరారు. మార్చి 7, 8 తేదీల్లో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర ఆరవ మహాసభలు హైదరాబాద్‌లోని తెలంగాణ చౌరస్తాలో శివం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని ప్రజాతంత్రవాదులు, అభ్యుదయవాదులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మందుల ధరలపై నియంత్రణ విధించాలని, నాసిరకమైన మందులను అరికట్టి ప్రాణాంతక రోగాల చికిత్సకు అవసరమైన మందులపై జీఎస్టీని జీరో శాతానికి తగ్గించాలని అన్నారు. బహుళజాతి కంపెనీల దోపిడీని అరికట్టాలని కూడా కోరారు. ఈ సమావేశంలో టీఎంఎస్ఆర్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐ రాజ్ భట్, ఉప ప్రధాన కార్యదర్శి ఏ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు గుండా శ్రీనివాస్, వి శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి దుర్గాప్రసాదరావు, స్పెషల్ ఇన్వైటీ పీవీఎస్ ఏ ప్రసాద్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి శోభన్ యాదవ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కిల్లే గోపాల్, కమరలి తదితరులు పాల్గొన్నారు.

# భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో ముందు నిలిచిన అమరుడు కామ్రేడ్ మండ్ల సంగేమయ్య

## నివాళి అర్పించిన సిపిఐ నేతలు ఎం బాల నరసింహ ఎస్ఎండి ఫయాజ్


**కొల్లాపూర్ మార్చి 6 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామంలో భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన అనేక వర్గ పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు సింగోటం మాజీ సర్పంచ్ ఎం కృష్ణయ్య అలియాస్ లాలి తండ్రిగారైనటువంటి కామ్రేడ్ మండ్ల సంగీమయ్య నిన్న మృతి చెందడం జరిగింది . దాదాపుగా 50 సంవత్సరాల పాటు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన అనేక పోరాటంలో ఎత్తిన జెండాను దించకుండా ఆనాటి సిపిఐ అగ్ర నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి కటిక్కినేని గోపాల్ రావు డి కిష్టన్న ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఉద్యమాలలో ముఖ్య నాయకునిగా అనేక పోరాటాలు నిర్వహించిన సంఘం అయ్యగారు మరణించడం వారి కుటుంబానికి సింగోటం కొల్లాపూర్ ప్రాంత పార్టీకే కాక మొత్తం జిల్లా పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ఆవేదన వ్యక్తం చేశారు సంగీమయ్య పార్థిక దేహానికి ఎర్రబట్ట కప్పి సిపిఐ జెండాను ఆయనపై ఉంచి నివాళులర్పించారు సంఘమయ్య అమర్ రహే అనే నినాదాల తో ఆ ప్రాంతమంతా మారుమోగింది ఈ సందర్భంగా సిపిఐ నాయకులు బాల్ నరసింహ ఫయాజ్ మాట్లాడుతూ దున్నేవాడికే భూమి కావాలని పేదలకు దక్కాల్సిన హక్కులు రావాలని భూ సంస్కరణలను తీసుకురావాలని జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్న తొలితరం కమ్యూనిస్టు పార్టీ నాయకుల్లో ఒకరు సంఘం అని వారు గుర్తు చేశారు వారు మాత్రమే కాకుండా వారి పెద్ద కుమారుడు ఎం వెంకటస్వామి చిన్న కుమారుడు ఎం కృష్ణయ్య అలియాస్ లాలి సింగోటం మాజీ సర్పంచ్ వీళ్లను కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలోకి తీసుకొచ్చారు వీళ్లే కాకా వారి కుటుంబంలో అనేక మందిని పార్టీ భావజాలంలోకి తీసుకొచ్చిన ఘనత వారిది నేడు అవసరాల కోసం అంగట్లో సర్కులాగా పార్టీ జెండాలు మారుస్తున్నటువంటి రాజకీయ విలువలు లేని కాలంలో అరా శతాబ్దం పాటు ఎత్తిన జెండాను దించకుండా చివరికి ఆ జెండాను తనపై కప్పుకున్నంత వరకు ఎర్రజెండా నీడలోనే సాగిన ఎర్రజెండా ముద్దుబిడ్డ సంగీమయా అనివారు కొని ఆడారు వారు లేని లోటు తీర్చలేనప్పటికీ వారు నమ్మిన సిద్ధాంతాన్ని వారు కోరుకున్న వ్యవస్థను సమాజంలో తీసుకురావడానికి జరిగే పోరాటంలో ముందుండి పోరాటాలు నిర్వహించడమే వారికి మనమంతా ఇచ్చే నివాళులు అని వాళ్ళు తెలియజేశారు ఈ సందర్భంగా వారు వారి కుటుంబంలోని సభ్యులందరికీ ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు మాజీ సర్పంచ్ లాలి ఇంటి నుంచి ప్రారంభమైన ఆయన అంతిమయాత్ర వారి వ్యవసాయ క్షేత్రమైన వ్యక్తం చౌరస్తా వైపు ఉన్న వ్యవసాయ క్షేత్రం వరకు సాగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సింగోటం మాజీ సర్పంచ్ ఆర్ ఇందిరా సిపిఐ కోడేరు మండల పార్టీ కార్యదర్శి తప్పెట కిరణ్ కుమార్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు ఎం గోపాల్ సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ చందు బాలయ్య గౌడ్ నరసింహ ఎం కృష్ణయ్య గుడిసె వెంకటస్వామి మల్లయ్య డి పవన్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ ప్రజా కళాకారుడు గుడిసె శివలింగం అనేకమంది సిపిఐ కార్యకర్తలు వారి బంధువులు , సింగోటం కొల్లాపూర్ సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పటేల్ శ్రీనివాస్ రెడ్డి నియామకం

గద్వాల మార్చి 06(ప్రజా జ్యోతి):గద్వాల కోర్టు న్యాయవాది పటేల్ శ్రీనివాస్ రెడ్డి గద్వాల కోర్టు 1వ, అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించారు.నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టు నియామక పత్రాన్ని రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కిరణ్ కుమార్ రెడ్డి, గద్వాల కోర్టు 1వ అదనపు జిల్లా జడ్జి రవికుమార్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు.పటేల్ శ్రీనివాస్ రెడ్డిని న్యాయవాదులు కృష్ణారెడ్డి,తదితరులు అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.



# గ్రామ ప్రగతికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కీలకం

### మార్చల గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి





కల్వకుర్తి మార్చ్ 6 (ప్రజా జ్యోతి ):

గ్రామ ప్రగతికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికల కీలకమని మార్చాల గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా డిప్యూటీ సీఈవో వెంకటరమణ హాజరయ్యారు. గ్రామస్థాయిలో విద్య వైద్యం తాగునీరు పారిశుద్ధం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన తాత్కాలిక మరమ్మతులపై డిప్యూటీ సీఈవో అధికారులకు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి సగం పంది భోజనం చేసి వారి తరగతి గదిలో విద్యార్థులకు జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో నుంచి డిప్యూటీ సీఈవోగా ఎన్నికైన వెంకటరమణ సర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ ఉపసర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు రేషన్ డీలర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## యువకులు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని వ్యాపార రంగంలో రాణించాలి

### ఐకృత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి, మార్చ్ 6 (ప్రజా జ్యోతి):**

యువకులుస్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని వ్యాపార రంగంలో రాణించాలని ఐకృత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారంకల్వకుర్తి పట్టణ కేంద్రంలోని కళ్యాణ్ నగర్ కాలనీలో నూతన కార్ డెకార్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐకృత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువకులు ఉద్యోగాల కోసం మాత్రమేఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు, చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలు కూడా క్రమంగా పెద్ద స్థాయికి చేరుకుని అనేక మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతాయని తెలుపుతూ,నూతనంగా ప్రారంభించిన కార్ డెకార్స్ వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నూతన కార్ డెకార్స్ యజమాని వెంకటేష్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో ..స్థానిక నాయకులతో పాటు ఐకృత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అచ్చంపేటలోప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక ఎక్కడ..?

-- తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన ప్రోగ్రాం కి కౌన్సిల్ సభ్యులు డుమ్మా
--- ప్రతిపక్ష పార్టీ నుంచి ఇద్దరు కౌన్సిలర్లు పాలకవర్గం నుంచి ఒక్కరు
-- మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేయించిన అధికారులు
--- విస్మయం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్ లు



నాగర్ కర్నూల్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, అభివృద్ధి ఏకైక లక్ష్యంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుంచి ఈనెల 15వ తేదీ వరకు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యేలు కలెక్టర్లు పిలుపునివ్వగా.. అవి ఏవి అచ్చంపేట మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు పట్టనట్లుగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమానికి ప్రతిపక్ష పార్టీ నుంచి ఇద్దరు కౌన్సిలర్ సభ్యులు హాజరుకాగా... అధికార పార్టీ నుంచి ఒక కౌన్సిల్ సభ్యుడు హాజరు అవ్వడం ఏమిటని ప్రతిపక్ష పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు మన్ను ప్రసాద్, రమేష్ రావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 99 రోజుల పట్టణ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రారంభమైన ప్రణాళిక కార్యక్రమానికి మొదటి రోజే కమిషనర్ చైర్మన్ లేకపోవడం ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శనమని వారు ఆరోపించారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం కౌన్సిల్ సభ్యులకు తగదని విస్మయం వ్యక్త పరిచారు . కౌన్సిల్ సభ్యులు అధికారులు పట్టించుకోకపోతే పట్టణం ఎలా అభివృద్ధి చెందుతుందని వారు సూటిగా ప్రశ్నించారు. గతంలో చేసిన పలు పనులకు బిల్లులు రాలేదని... ఇప్పుడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కి ఎలాంటి నిధులు రాలేదని అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని వారు ఆరోపించారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో మేనేజర్ రమేష్ నాయక్, ఏ ఈ రాజ్ నాయక్, టిపిఓ మనోజ, శానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్ కౌన్సిల్ సభ్యులు రమేష్ రావు, మన్ను పటేల్, అప్ప శివ తదితరులు పాల్గొన్నారు

# వెంగళరావు కాలనీలో చెత్తకుప్పల తొలగింపు

- వార్డు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి
- ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తాం: కౌన్సిలర్ కోట్ల శిరీష రవి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (ప్రజాజ్యోతి):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 28వ వార్డు వెంగళరావు కాలనీలో పేరుకుపోయిన చెత్తకుప్పలను శుక్రవారం వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి మున్సిపల్ సిబ్బందితో ట్రాక్టర్ల ద్వారా తొలగింపజేశారు. వార్డు పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని చెత్తను తరలించి పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోట్ల శిరీష రవి మాట్లాడుతూ తాను నిత్యం వార్డులో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు స్పందిస్తున్నానని తెలిపారు. వార్డు అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే వార్డు ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల మధ్యలో ఉండి వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# కోర్టు టాయిలెట్స్ షెడ్ కు 12 లక్షల రూపాయలు మంజూరు.

**కొల్లాపూర్ మార్చి 6 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపల్ కోర్టు ప్రాంగణంలో 12 లక్షల రూపాయల వ్యయంతోటాయిలెట్స్ షెడ్ నిర్మాణంకు మున్సిపల్ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి దమ్ము ఉపనిషత్ వాణి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి ఆర్ చరణ్య. మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం,వైస్ చైర్మెన్.షేక్ రహీం పాషా ఆధ్వర్యంలో భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు.కొల్లాపూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం, వైస్ చైర్మెన్ షేక్ రహీం పాషా కౌన్సిలర్లు భూమి పూజలో పాల్గొన్నారు.భూమి పూజ ముందుగా కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా కొల్లాపూర్ మున్సిపల్ కోర్టు ఫస్ట్ క్లాస్ జడ్జి దమ్ము ఉపనిషత్ వాణి కొల్లాపూర్ మున్సిపల్ కోర్టు రెండవ జడ్జ్ ఆర్ చరణ్. కౌన్సిలర్లు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ మున్సిపల్ కోర్టు ప్రాంగణంలో టాయిలెట్స్ మరియు వాదులు ప్రతి వాదులు ముద్దాయిలకు నీడ కోసం షెడ్ నిర్మాణానికి కొల్లాపూర్ మున్సిప్ కోర్టు న్యాయవాదులు బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకురావడంతో వారు అనుకూలంగా స్పందిస్తూ 12 లక్షల రూపాయల వ్యయంతో కొల్లాపూర్ మున్సిపల్ కోర్టు ఆవరణంలో టాయిలెట్స్ అక్కడికి వచ్చే వాదులు ప్రతివాదులు ముద్దాయిల కోసం షెడ్ నిర్మాణానికి మంజూరు



చేయించడం జరిగింది.అడిగిన వెంటనే స్పందించి కోర్టు ఆవరణంలో టాయిలెట్స్ మరియు షెడ్ నిర్మాణానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావుకి మున్సిపల్ కోర్టు ఫస్ట్ క్లాస్ జడ్జి దమ్ము ఉపనిషత్ వాణి. రెండవ క్లాస్ జడ్జ్ ఆర్ చరణ్ మరియు న్యాయవాదులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు , కౌన్సిలర్లు10వ.వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ .ఖాదర్ పాషా. అన్వర్ పాషా,పెబ్బేటి శేఖర్ ముదిరాజ్, పసుల సుజాత, కాటమోని లహరి వేణు గోపాల్ గౌడ్ , కర్నె శివ ,వర్క్ ఇన్స్పెక్టర్ మన్నెం .కాంట్రాక్టర్ లు కబీర్,పెద్ద మల్లయ్య కోర్టు సిబ్బంది ఉన్నారు.

# స్ప్రింక్లర్ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరం

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : 06 మార్చ్ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తిమ్మాజిపేట్,బిజినపల్లి మండలాల రైతులకు ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని,నీటి వినియోగాన్ని తగ్గిస్తూ పంటల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు స్ప్రింక్లర్ విధానం ఎంతో ఉపయోగకరమని అన్నారు. రైతులుఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మెరుగైన దిగుబడులు సాధించాలని అన్నారు.రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,రైతులుపాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం లేకుంటే ఎలా?

-ఉపాధి హామీ దూరం చేసి పేదల పొట్ట కొట్టొద్దు

-- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వర్ధశీ సైదులు
అచ్చంపేట మార్చ్ 6 (ప్రజా జ్యోతి)
ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసి పేద ప్రజల పొట్ట కొట్టొద్దని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వర్ధశీ సైదులు డిమాండ్ చేశారు అచ్చంపేట మండలం లోని గుంపన్ పల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం కూలి లతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సైదులు మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకాల పేర్లు మార్చడం కాదు పేద ప్రజల బ్రతుకులు మార్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు మూడు నెలల బిల్లులను తక్షణమే చెల్లించి కూలీలను ఆదుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం లేకపోతే గ్రామీణ ప్రాంతంలో ఉన్న కూలీలు ఏ విధంగా బ్రతుకుతారని వారు ప్రశ్నించారు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి భరోసా ఉన్నప్పటికీ వి బిజి రాంజీ పథకానికి భద్రత లేదు ఏ విధంగా కొనసాగిస్తారని వారు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం మార్చవలసింది పథకాలను కాదు పేద ప్రజల బతుకులను మార్చాలని కోరారు. అప్పటి ఎండీఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు గ్రామాలలో వలసలు నివారించాలని కొట్లాడి వందరోజుల ఉపాధి పథకానికి మొట్టమొదటిసారిగా శ్రీకరం చుట్టారు. అలాంటి పథకాల కి నేటి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పథకాలకి తూట్లు పొడిచడం సరైన పద్ధతి కాదని వారు విమర్శించారు. ప్రతిసారి బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు సరిపోడం లేదు ప్రతి సంవత్సరం 2.50 వేల కోట్లు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ పథకానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు పెంచుతూ. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకి ఎనిమిది వందల రూపాయలు కూలి చెల్లించాలని కోరారు
పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలకు సరిపడు త్రాగునీరు టెంట్ మరియు పనిముట్లు
అత్యవ సర మెడికల్ కిట్టును అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు మరియు కూలీలు. శ్రీకాంత్ రాజు మోహన్ దేవి పార్వతి ఉపాధ్యాయ రాజు దేవులీ వెంకట్ నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రాభివృద్ధికి అందరూ తోడ్పడాలి

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి
**నాగర్ కర్నూల్ : మార్చ్ 06ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో శుక్రవారం బిజినపల్లి,తాడూర్ మండలాలకు సంబందించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సంబందిత లబ్ధిదారులకు పంపిణీచేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకుధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్ధంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,మండల నాయకులు,ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు.

